క్లుప్తంగా

శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మొగుళ్లపల్లి: పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుగణాభివృద్ధి అధికారి కుమారస్వామి అన్నారు. సోమవారం మండలంలోని కోర్కిశాల గ్రామంలో 150 పశువులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకన్న, డా.రాకేష్‌శర్మ, వెంకటేష్, గోపాల్ మిత్ర సూపర్‌వైజర్ ప్రకాశ్‌రెడ్డి, గోపాల మిత్రలు శ్రీనివాస్, తిరుపతి, కుమార్, రాజేందర్ రైతులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మించాలి



భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరుతూ.. తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ రాహుల్ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. గతంలో గౌడ కులస్తులకు ఇచ్చిన 30 గుంటల భూమిలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మించాలన్నారు. జిల్లాలో అత్యధికంగా గౌడ కులస్తులు ఉన్నారని, గౌడ కమిటీ హాల్ నిర్మిస్తే నిరుపేద గౌడ కులస్తులు చిన్న చిన్న కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి అనువుగా ఉంటుందన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో నాయకులు సంపత్ కుమార్ గౌడ్, సాంబయ్య, గడ్డం రామచంద్రం, సదానందం, తడుక సుధాకర్, బుర్ర రమేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరామర్శ



మొగుళ్లపల్లి: మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన గాదం సతీశ్ ఆదివారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సోమవారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ జోరుక సదయ్య, నరహరి వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

బియ్యం అందజేత

పలిమెల: మండలంలోని పలిమెల గ్రామానికి చెందిన జనగామ చిన్న సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం రాజ్యలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ జనగామ ప్రభాకర్ ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు జనగామ ఆకాంత్, గోమాస భాస్కర్, జనగామ బాలు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



కాళేశ్వరం: మహదేవపూర్ మండల కేంద్రానికి చెందిన మచ్చ వెంకటస్వామి ఇటీవల కేన్సర్‌తో మృతి చెందాడు. దీంతో మృతుడితో కలిసి పదవ తరగతి చదువుకున్న 1990 బ్యాచ్ మిత్రులు రూ.31,700ల నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

నియామకం



టేకుమట్ల: ఏఐకేఎం (ఆల్ ఇండియా కిసాన్ మహాజభ) మండల కార్యదర్శిగా మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన చిట్యాల సదయ్యను నియమించినట్లు ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి మారెపెల్లి మల్లేశ్ సోమవారం తెలిపారు. తనకు అవకాశం కల్పించిన మల్లేశ్‌కు సదయ్య కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా..



భూపాలపల్లి రూరల్: ఎమ్మార్పీస్ భూపాలపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా గూడాడుపల్లి గ్రామానికి చెందిన ఓనపాకల కుమార్‌ను ఎన్నుకున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ అంబాల చంద్రమౌళి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కుమార్‌కు నియామక పత్రం అందజేశారు. తనపై నమ్మకంతో పదవిని అప్పగించిన జిల్లా ఇన్‌చార్జ్ చంద్రమౌళికి, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులకు కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

‘కొనుగోళ్లు’ ప్రారంభమెప్పుడో?

- ఇబ్బంది పడుతున్న రైతులు
- పట్టించుకోని అధికారులు

చిట్యాల: మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇప్పటి వరకు ప్రారంభం కాకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో గత సీజన్‌లో మొత్తం 14 కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రారంభించగా ప్రస్తుతం ఒక్కటి కూడా ప్రారంభం కాలేదు. ఇప్పటికే మండలంలో అన్ని గ్రామాల్లో దాదాపు 30 శాతం కోతలు పూర్తయి ధాన్యాన్ని అరబెట్టి కొనుగోలు కేంద్రాల కోసం ఎదురు చూస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనేవారు లేకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న ధాన్యానికి రూ.500 బోనస్ ప్రకటించింది. దీంతో వర్షాకాలంలో రైతులు ఎక్కువ సంఖ్యలో సన్న ధాన్యాన్ని సాగు చేశారు. ప్రసుతం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రోడ్ల వెంట, మార్కెట్ ఆవరణలో ధాన్యం ఆరబోసి రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగా మార్కెట్ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసే దిక్కు లేక రైతులు నిరాశకు లోనవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



మార్కెట్‌లో ఆరబోసిన ధాన్యం



నవాబుపేటలో బ్రిడ్జి వద్ద ఎండబోసిన ధాన్యం

ఇబ్బంది పడుతున్నా..



రాష్ట్ర ప్రభుత్వం సన్న వరి ధాన్యానికి బోనస్ ఇస్తుందని ప్రకటించడంతో నాకు ఉన్న రెండు ఎకరాలలో సన్న వరి వేశాను. అవి పండించి వ్యవసాయ మార్కెట్‌కు పదిరోజుల క్రితం తీసుకవచ్చి ఇబ్బంది పడుతున్నా. ఇంత వరకు కొనుగోలు కేంద్రం ప్రారంభించలేదు. అధికారులు త్వరితగతిన కొనుగోలు కేంద్రం ప్రారంభించాలి.

– కొత్తూరి మధు, రైతు, ఏలేటిరామయ్యపల్లి

మద్యం తాగి వాహనాలు నడపొద్దు

టేకుమట్ల: మద్యం తాగి వాహనాలు నడపొద్దని ఎస్సై గోగికారి ప్రసాద్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన బొమ్మ రాజు ఇటీవల మద్యం తాగి వాహనం నడుపడంతో పాటు, న్యూసెన్స్ చేయడంతో భూపాలపల్లి జేఎఫ్‌సీఎం కోర్టు మెజిస్ట్రేట్ సోమవారం రూ.1000 జరిమానాతో పాటు, రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల బారిన పడి ఆర్థికంగా, శారీరకంగా తీవ్రంగా నష్టపోతారని అన్నారు. నిబంధలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెడ్ కానిస్టేబుల్ తుల రమేశ్ ఉన్నారు.



నిందితుడిని చూపిస్తున్న పోలీసులు

క్రీడా దుస్తుల అందజేత

చిట్యాల: మండలంలోని చల్లగరిగ ఉన్నత పాఠశాల నుంచి వివిధ క్రీడారంగాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్న ఇరవై మంది క్రీడాకారులకు అదే గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి డాక్టర్ కర్రె ప్రేమ్‌నాథ్‌రెడ్డి క్రీడా దుస్తులు అందజేశారు. ఈ మేరకు పాఠశాల యాజమాన్యం చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కర్రె ప్రేమ్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. తన తండ్రి కర్రె నర్సింహారెడ్డి గతంలో ఇదే పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పని చేశాడని అతని జ్ఞాపకార్థం రూ.15వేల విలువ గల దుస్తులను అందించినట్లు పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.. చల్లగరిగ పూర్వ విద్యార్థులు అవసరమైన సందర్భాల్లో విద్యార్థుల శ్రేయస్సు కోసం చేయూత అందించడం శుభపరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వరూప, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అందజేసిన దుస్తులతో విద్యార్థులు

సమస్యలు పరిష్కరించాలని వినతి

కాటారం: మహాముత్తారం మండలం దొబ్బలపాడు మోడల్ స్కూల్‌లో నెలకొన్న సమస్యలపై సోమవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కి విద్యార్థులు వినతిపత్రం సమర్పించారు. మహాముత్తారం పర్యటనకు వెళ్తున్న మంత్రిని పాఠశాల ఎదుట నిలిపి విద్యార్థులు తమ సమస్యలను విన్నవించారు. దీంతో స్పందించిన కేంద్ర మంత్రి కలెక్టర్‌తో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నిశిధర్‌రెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి పసుల శివ, నాయకులు కల్వచర్ల రాజు, సిల్వ రాజు పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని ఒడితల, పాసిగడ్డతండా, వరికోల్‌పల్లి, నైన్‌పాక గ్రామాల్లో ఉన్న సమస్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కి బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్‌గౌడ్ సోమవారం జిల్లా కేంద్రంలో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు తీగల జగ్గయ్య, రాష్ట్ర నాయకుడు నర్సయ్య, మండల నాయకులు మాచర్ల రఘు, రావుల రాకేష్, సంపత్, వీరస్వామి, మహేష్, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి సమస్యలను విన్నవిస్తున్న విద్యార్థులు

మున్నూరు కాపులో చేర్చొద్దు

టేకుమట్ల: గుడాడు కాపులను మున్నూరు కాపులో చేర్చవద్దని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు బొడ్డు సదానందం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణనలో సర్వే నిర్వహిస్తున్న అధికారులకు గుడాడు కాపులు మున్నూరు కాపులుగా తప్పుడు సమాచారం అందిస్తున్నారని అరోపించారు. గతం నుంచి గుడాడి కాపులు ఆర్థికంగా స్థిరపడి ఓసీ జాబితాలో ఉన్నారని అన్నారు. తప్పుడు సమాచారాన్ని నిక్షిప్తం చేయడం వల్ల భవిష్యత్‌లో గుడాడు కాపులు మున్నూరు కాపు కుల సర్టిఫికేట్ పొందితే మున్నూరు కాపులు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు ఆది రఘు, దావు రఘు, మోతె రాజమౌళి ఉన్నారు.



మాట్లాడుతున్న సదానందం

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

మొగుళ్లపల్లి: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ప్రధానోపాధ్యాయుడు విజయ్‌పాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మన పాఠశాల -మన స్వచ్ఛత అనే నినాదంతో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయుడు విజయ్‌పాల్ రెడ్డి, ఎన్‌సీసీ అధికారి రాజయ్య ఆధ్వర్యంలో ఎన్‌సీసీ విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌పాల్‌రెడ్డి మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టడం చాలా సంతోషమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు జరిగినప్పుడు ఎన్‌సీసీ విద్యార్థులు ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకన్న, అనిల్ కుమార్, సురేందర్, ప్రవీణ్, కుమారస్వామి, రాజు, కల్యాణి, లలిత, పద్మ, విజయ భాస్కర్, చందర్, స్పందన పాల్గొన్నారు.



స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

‘మహాలక్ష్మి’తో కిక్కిరిసిన భక్తజనం



కాళేశ్వరం బస్టాండ్ వద్ద నిండిపోయిన మహిళలు

కాళేశ్వరం: కార్తీకమాసం సందర్భంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో కాళేశ్వరం చేరుకొని కిక్కిరిశారు. కార్తీకమాసం సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన మహిళా భక్తులు ఆర్టీసీ బస్సులో మహదేవపూర్ మండలం కాళేశ్వరం చేరుకున్నారు. ముందుగా గోదావరి స్నానాలు చేసి దర్శనాలు ముగిసిన తరువాత తిరుగు ప్రయాణంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద అరకొర బస్సులతో నిరీక్షించారు. బస్సులు సరిపడా రాకపోవడంతో ఎదురువెళ్లి మరీ సీట్ల కోసం మహిళలు ఎగబడ్డారు. దీంతో బస్టాండ్ వద్ద మహిళలతో నిండిపోయింది. సాయంత్రం వరకు మహిళలతో రద్దీ కొనసాగింది.



కాళేశ్వరం బస్టాండ్‌లో బస్సు ఎక్కేందుకు గుమిగూకూడిన మహిళలు

మంత్రిపై ఆరోపణలు సరికాదు

కాటారం: మధ్యాహ్న భోజన విషయంలో నిర్వాహకుల్లో ఒకరైన మహిళతో కొందరు నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించి మంత్రి శ్రీధర్‌బాబుపై అసత్య ఆరోపణలు చేయించడం సరికాదని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు భూపెల్లి రాజు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాజు మాట్లాడుతూ.. కాటారం మండలం ధన్వాడ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన అంశాన్ని కొందరు నాయకులు రాజకీయం చేసి మంత్రికి అంటగట్టాలని చూడటం తగదన్నారు. కొందరు మాల మహానాడు నాయకులు క్షేత్రస్థాయిలో నిజనిజాలు తెలుసుకోకుండా మాట్లాడారని పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు, యూత్ నాయకుడు శ్రీను బాబుపై ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని స్పష్టం చేశారు.

కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి



రేగొండ: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు



గణపురం: వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

రేగొండ: రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మండలంలోని రైతు పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెన్నాపూర్, దామరంచపల్లి, రూపిరెడ్డిపల్లిలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్ఞన్ రావు, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గైటోజు కిష్టయ్య, నాయకులు సాయిని ముత్యం, బండారు దేవేందర్, శంకరయ్య, శ్రీధర్‌గౌడ్, ఆనందం, రఘు, వీరబ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలుపుతా..

గణపురం: నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుతానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మండలంలోని బుద్ధారం గ్రామంలో రూ.73 లక్షల వ్యయంతో రెండు వాటర్ ట్యాంకుల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. వాటర్ ట్యాంకు నిర్మాణ పనులను నాణ్యతాతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ఘనంగా మైనార్టీ దినోత్సవ వేడుకలు

భూపాలపల్లి రూరల్: భారత తొలి విద్యా శాఖ మంత్రి డా.మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి పురుస్కరించుకోని జిల్లా కేంద్రంలోని మైనారిటీ పాఠశాలలో సోమవారం మైనార్టీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే సత్యనారాయణరావు హాజరై కేక్‌కట్ చేశారు. అనంతరం 2023–24 పదవ తరగతి ఫలితాల్లో పాఠశాలలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థిని శాలువతో సన్మానించి అభినందించారు. ప్రధానోపాధ్యాయుడు రవి, మైనారిటీ పెద్దలు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి

చిట్యాల: మండలంలోని నైన్‌పాకలో వెలిసిన నాపాక ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మండలంలోని నైన్‌పాక ఆలయ నూతన కమిటీ ప్రమాణాస్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర, ఎండోమెంట్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ కవిత హాజరయ్యారు. ముందుగా నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ చైర్మన్‌తో పాటు డైరెక్టర్లతో ప్రమాణాస్వీకారోత్సవం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ.. నాపాక ఆలయాన్ని దేశంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి చేయిస్తానని తెలిపారు. అర్చకులు పెండ్యాల ప్రభాకరాచార్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి–సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీకృష్ణ, మాజీ జెడ్పీటీసీ ఓరం సమ్మయ్య, మండల నాయకులు కామిడి రత్నాకర్‌రెడ్డి, నక్క భాస్కర్, గట్టయ్య, గంగాధరి రవీందర్, గట్టయ్య, సుదర్శన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

చిట్యాల: రేగొండ మండలంలోని రేపాక గ్రామానికి చెందిన కుర్ర సతీశ్ పని నిమిత్తం చిట్యాల మండలంలోని చల్లగరిగకు ద్విచక్రవాహనంపై ఇటీవల వెళ్తుండగా సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు చేశాడు. దీంతో పోలీసులు సీఈఆర్ఐ పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్‌ను గుర్తించి బాధితుడు సతీశ్‌కు సోమవారం ఎస్సై శ్రావణ్‌కుమార్ అందజేశారు. సెల్‌ఫోన్‌ను గుర్తించిన పోలీస్ సిబ్బంది కోమల, లాల్‌సింగ్‌లను ఎస్సై అభినందిచారు.

టేకుమట్ల: మండలంలోని రేపాక గ్రామానికి చెందిన శివరాత్రి సతీశ్ ఇటీవల సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నారు. కాగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను కనుగొని సోమవారం సతీశ్‌కు సెకండ్ ఎస్సై ఈశ్వరయ్య అందించారు.

స్థలం కేటాయించాలి

టేకుమట్ల: మండల కేంద్రంలో అంబేడ్కర్ స్మారక భవనానికి స్థలం కేటాయించాలని తహసీల్దార్ విజయలక్ష్మిని అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య సోమవారం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో అంబేడ్కర్ స్మారక భవనానికి నిధులు మంజూరయ్యాయని, కాని స్థలం లేకపోవడంలో నిర్మాణం నిలిచిపోయిందని అన్నారు. మండల కేంద్రంలో 10 గుంటల భూమిని కేటాయిస్తే అనుకూలంగా ఉంటుందని అధికారులు స్పందించాలన్నారు. అందుకు స్పందించిన తహసీల్దార్ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. మండల అధ్యక్షుడు ఆరకొండ రాజయ్య, నాయకులు కొమురయ్య ఉన్నారు.

కాళేశ్వరం అర్చకుడికి పదోన్నతి

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం దేవస్థానంలో విధులు నిర్వర్తిస్తున్న ముఖ్య అర్చక నుంచి ఉపప్రధాన అర్చకులుగా పనకంటి ఫణీంద్రశర్మకు పదోన్నతి కల్పిస్తూ దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం ఆ ఉత్తర్వులను ఈఓ ఏ.మారుతి, ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తిశర్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాస్, వేదపండితుడు కుంతపాండా, అర్చకుడు వెల్ది శతర్‌చంద్ర శర్మ, జూనియర్ అసిస్టెంట్ రవీందర్, రికార్డు అసిస్టెంట్ శ్రీనివాస్, ఎలక్ట్రిషియన్ తిరుపతిరెడ్డి ఉన్నారు.



నియామక పత్రం అందుకుంటున్న అర్చకుడు

మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతి

కాళేశ్వరం: మహదేవపూర్ మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అస్రార్ ఖురేషి ఆధ్వర్యంలో భారత రత్న, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, మాజీ జెడ్పీటీసీ గుడాల అరుణశ్రీనివాస్, మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇర్షాద్ బేగ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ ఎజాస్, ఇంతియాజ్‌బేగ్, హబీబ్‌ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాగం సంతోష్, చక్రదర్, మిరాజ్, సాంబయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



జయంతిని నిర్వహిస్తున్న నాయకులు

ప్రశ్నించేతత్వం పెంచుకోవాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సమాచార హక్కు చట్టం సభ్యులు

మొగుళ్లపల్లి: పౌరులు ప్రశ్నించేతత్వం పెంచుకోవాలని సమాచార హక్కు చట్టం రాష్ట్ర ఆర్గనైజింగ్ కన్వీనర్ ఎస్ వెంకటేశ్వర్లు అన్నారు. యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి పెరిగిందన్నారు. అవినీతి అధికారులను వెంటనే బర్తరఫ్ చేయాలని చట్టం తీసుకురావాలని అప్పుడే అవినీతి తగ్గుముఖం పడుతుందన్నారు. గత ప్రభుత్వం పదవ తరగతిలో సమాచార హక్కు చట్టాన్ని పాఠ్యాంశాన్ని తొలగించిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పాఠ్యాంశాన్ని పొందుపరచాలని డిమాండ్ చేశారు. యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ మహిళా విభాగం కో కన్వీనర్ సోమలక్ష్మి, రాష్ట్ర నాయకుడు స్వామిరెడ్డి, జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యుడు మార్క శరత్ బాబు, మండల కన్వీనర్ కమలాపురం విజేందర్, తిరుపతి, రాజేష్ విక్రమ్, కిరణ్ పాల్గొన్నారు.